ట్రాక్టర్‌తో పాలం దున్నుతున్న రైతు

నారు తీస్తున్న కూలీలు

వరి నాట్లు షురూ..

వానకాలంలో వేసిన పంటల కోత ఒకవైపు సాగుతుండగానే మండలంలోని వివిధ గ్రామాల్లో వరినాట్లు ప్రారంభమయ్యాయి. ముందస్తుగా వరి నారు పోసిన రైతులు నాట్లు వేస్తుండగా కొందరు రైతులు డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేసేందుకు పాలం దమ్ము చేస్తున్నారు. యాసంగి నాట్లు వేసేందుకు అన్నదాతలు పాలం పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. -నర్సింహులపేట, డిసెంబర్ 17

నాటు వేస్తున్న కూలీలు

మృతుడి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

డోర్నకల్, డిసెంబర్ 17: విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వంగూరి రవి (40) కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు. రవి మృతికి సంతాపం తెలిపారు.

'పాత పెన్షన్ విధానం'పై టీఎస్ సీపీఈయూ హర్షం

బయ్యారం, డిసెంబర్ 17: ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించడంపై టీఎస్ సీపీఎస్ఈయూ మండలశాఖ అధ్యక్షుడు బానోత్ రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల అసెంబ్లీలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాత పెన్షన్ విధానానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ప్రకటించడం హర్షించదగిన విషయమన్నారు. హర్షం తెలిపిన వారిలో ప్రధాన కార్యదర్శి దస్తగిరి, కోశాధికారి ముఖ్య రవీందర్ ఉన్నారు.

దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఎన్నిక

హనుమకొండ, డిసెంబర్ 17 : హనుమకొండ, వరంగల్ జిల్లాల దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా బిల్లా మహేందర్ ఎంపికయ్యారు. ఆదివారం హనుమకొండ సుబేదారిలోని ప్రాథమిక పాఠశాలలో సంఘం అడ్‌హక్ కమిటీ కన్వీనర్ బిల్లా మహేందర్ అధ్యక్షతన హనుమకొండ, వరంగల్ జిల్లాల దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. అనంతరం రాష్ట్ర బాధ్యులు నున్నపు నర్సమ్మ, బోనగిరి రాములు ఆధ్వర్యంలో సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల గౌరవ సలహాదారులుగా డాక్టర్ లక్కిరెడ్డి సత్యం, అధ్యక్షుడిగా బిల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఏ సోమన్న, స్వరూప, కోశాధికారిగా వీ వాసుదేవరెడ్డి, సయుక్త కార్యదర్శిగా పీ వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా పీ రాధిక, వీ నారాయణరెడ్డి, ఉమారాణి, బీ రణధీర్‌రెడ్డి, ఎం శివాజీ, రాజమౌళి, ఏ కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా ఫసియుద్దీన్, వేణు, ప్రభాకర్, రవీందర్, కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు తిరుపతి, సుధాకర్, శ్రీదేవి, పార్వతి, శ్రీనివాస్, చేరాలు, ధనంజయ, శేషగిరి, సులోచన, ప్రణవి, సృజన, రాజేందర్, సాయి ప్రసాద్, సక్రూనాయక్, సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయులు

ప్రజాతీర్పును శిరసా వహిస్తా..

ఉగ్గంపల్లిలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

- కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటా
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

చిన్నగూడూరు, డిసెంబర్17 : ఇన్నేళ్లూ తన వెంట నడిచిన కార్యకర్తలకు అండగా ఉంటానని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లిలో మరిపెడ మండలానికి చెందిన ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం రెడ్యాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్యా మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి పక్కా రోడ్లు, తాగునీరు, సాగునీరందించి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు. ప్రజాతీర్పును శిరసా వహిస్తానని, నమ్మిన కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాలూనాయక్, హరినాయక్, హరి , వీరన్న, ధన్‌సింగ్, లాలు, రమేశ్, బాలు, రాంకోటి, మాలు పాల్గొన్నారు.

రైల్వే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

కాజీపేట, డిసెంబర్ 17: రైల్వే పెన్షన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ఆర్ఎఫ్) అధ్యక్షుడు శ్రీధర్ అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం డీఎస్ నకర పుట్టినరోజును పురస్కరించుకుని 41వ పెన్షనర్స్ డే రిటైర్డ్ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. పెన్షన్‌దారులకు రావల్సిన అన్ని బకాయిలను ఇప్పించేందుకు పాటు పడుతానన్నారు. రైల్వే సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్ అంతకు ముందు 90 ఏండ్లు నిండిన పలువురు పెన్షన్‌దారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజిల్ లోకో షెడ్ సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్ పాలొన్నారు.

రామప్ప శిల్పాలను తిలకిస్తున్న కలెక్టర్ శశాంక దంపతులు

రామప్పలో పర్యాటకుల సందడి

- సందర్శించిన కలెక్టర్ శశాంక దంపతులు
- మల్లూరుకు పోటెత్తిన భక్తులు

వెంకటాపూర్, డిసెంబర్ 17 : మండలంలోని రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు పదివేల మంది పర్యాటకులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు నిర్వహించి తీర్థ ప్ర సాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరి జం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. రామప్ప సరస్సుకు చేరుకొని బోటింగ్ చేశారు.

మహబూబాబాద్ కలెక్టర్ దంపతుల పూజలు

మహబూబాబాద్ కలెక్టర్ శశాంక దంపతులు ఆదివా రం రామప్పను సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో వారిని శాలువాలతో సన్మానించి, ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ప్రాముఖ్యతను గైడ్స్ ద్వారా తెలుసుకున్న కలెక్టర్ శిల్పకళ అద్భుతమని కొనియాడారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేశారు. వారివెంట దేవాదాయ, టూరిజం, పురావస్తు, రెవెన్యూ శాఖల సిబ్బంది ఉన్నారు.

మంగపేట : మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలోతరలివచ్చారు. ఉదయాన్నే అర్చకులు శ్రీలక్ష్మీనర్సింహస్వామిని పూలదండలు, నూతన వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం, సంప్రదాయ పూజా క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు గుట్టకు చేరుకొని దైవదర్శనం చేసుకున్నారు. భక్తులు ముందుగా చింతామణి జలపాతాన్ని సందర్శించారు. అనంతరం స్వామికి మొక్కులు చెల్లించుకున్నా రు. ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లక్నవరంలో బోటు షికారు..

గోవిందరావుపేట : మండలంలోని లక్నవరం సరస్సును పర్యాటకులు, విద్యార్థులు పెద్ద సంఖ్య లో సందర్శించడంతో సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. వేలాడే వం తెనలపై నడుస్తూ, ఫొటోలు, సెల్ఫీ లు తీసుకుంటూ ఆనందంగా గడిపారు. పెద్ద, స్పీడ్ బోట్లలో షికారు చేస్తూ లక్నవరం అందాలను చూ స్తూ ఫిదా అయ్యారు.

ఆలయాల్లో ధనుర్మాస పూజలు ప్రారంభం

భీమదేవరపల్లి, డిసెంబరు 17: కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో ఆదివారం ధనుర్మాసం పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గణపతిపూజ, పుణ్యాహవాచనం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరిపించారు. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య ఘట(కుండ)పూజలను ప్రారంభించారు. ఆలయ ఈవో కిషన్‌రావు, అర్చకులు దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవారికి సమర్పించారు. మకర సంక్రాంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జరిగే వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభ పత్రికను మొదటగా ఈవో కిషన్‌రావుకు అర్చకులు అందజేశారు. సూర్యుడు ధనస్సురాశిలోకి ప్రవేశించిన సందర్భంగా ధనుర్మాస ఆరంభ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పూజారి మొగిళిపాలెం రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో ఉపప్రధాన అర్చకులు రాజయ్య, అర్చకులు వీరభద్రయ్య, శ్రీకాంత్, రమేశ్, శివకుమార్, శరత్‌చంద్ర, గురుప్రసాద్, సిబ్బంది సంజీవ రావు, రామకృష్ణారావు, రవీందర్, సందీప్, శ్రీధర్, రాజేందర్, భిక్షపతి, రాజు, భక్తులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి: కొత్తకొండలో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న ఈవో కిషన్‌రావు, అర్చకులు

సన్నూరులో..

రాయపర్తి : మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు ఆరు ట్ల రంగాచార్యులు, వెంకట రామకృష్ణాచార్యులు, వెంకట రమణాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారిని అలంకరించి కల్యాణం జరిపించారు. భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పూజలు

ఆలయాన్ని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించారు. ఆమె భర్త రాజారామ్మోహన్ రెడ్డి, అత్తయ్య, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని పూజారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ తొర్రూరు అధ్యక్షుడు హామ్యానాయక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.